నేడు కేటీఆర్ సమావేశం

కరీమాబాద్, ఏప్రిల్ 22: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం వరంగల్‌కు వస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉర్సుగుట్ట వద్ద ఉన్న నానీ గార్డెన్‌లో సమావేశం ఉందని పేర్కొన్నారు. కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు హాజరు కావాలని కోరారు.

డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ, ఏప్రిల్ 22 : హైదరాబాద్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థ(ఎస్‌డిడిజి డబ్ల్యూటీటీఐ)లో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి మధురిమ ఒక ప్రకటనలో తెలిపారు. అనాథ బాలికలు, తల్లి లేదా తండ్రిని కోల్పోయిన బాలికలు, చిల్డ్రన్ హోం, అక్రమ రవాణా బాధితులు, దివ్యాంగ బాలికలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొత్తం 240 సీట్లలో 70 శాతం సీట్లు వీరికి కేటాయించామన్నారు. మే 17 వరకు కలెక్టరేట్‌లోని కార్యాలయంలో దరఖాస్తును సమర్పించాలని పేర్కొన్నారు.

25న అరూరి నామినేషన్

వరంగల్, ఏప్రిల్ 22 : బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అరూరి రమేశ్ ఏప్రిల్ 25న నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

ఓపెన్ టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 22 : జిల్లాలో ఈ నెల 25 నుంచి మే 2 వరకు నిర్వహించే ఓపెన్ పదో తరగతి, ఇంటర్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ల ఓరియంటేషన్ సమావేశం వరంగల్ ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మురాల శంకర్‌రావు అధ్యక్ష తన జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ అబ్దుల్ హై హాజరై మాట్లాడుతూ.. సీఎస్, డీవోలు పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకురావద్దని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.

డిగ్రీ ఫలితాల కోసం విద్యార్థుల ఆందోళన

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 22: వరంగల్‌లోని మహబూబియా పంజతన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం ఆందోళనకు దిగారు. డిగ్రీ బీకాం కంప్యూటర్స్ కోర్సు ఫలితాలను ప్రకటించడంలో యాజమాన్యం జాప్యం చేస్తోందని నిరసన తెలిపారు. దీంతో ఫలితాలు విడుదల చేయడంతో ఆందోళన విరమించారు. యూనివర్సిటీలో ఫలితాలు జాప్యం చేయడం వల్లే ఇలా జరిగిందని ప్రిన్సిపాల్ షరీఫ్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, SAVURE KAMALA (New Name), previously called MODE RAJITHA (Old Name), and residing at H.No. 1-68, Peddapur Village, Athmakur Mandal, Hanumakonda Dist.-506342, T.S., India. and solemnly declare.

WANTED
jobs Apply Now!
★Wanted PRO's for degree College admissions (22 years Experience College). Contact Immediatly. Cell: 8121554649
NTW-323199

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

- బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత
- కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మొద్దు
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- నర్సంపేట, చెన్నారావుపేట, నెక్కొండ కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు

నర్సంపేట రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత

నర్సంపేట రూరల్/చెన్నారావుపేట/నెక్కొండ, ఏప్రిల్ 22 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే గెలుపు అని మహబూబాబాద్ ఎంపీ, బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. సోమవారం మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలు మూడుచోట్ల జరిగాయి. నర్సంపేట పట్టణం ద్వారకపేట ఎంఏఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో పట్టణంతోపాటు నర్సంపేట మండలంలోని 27గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత మాటలను ప్రజలు ఎవరూ నమ్మడం లేదన్నారు. రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందన్నారు. మహబూబాబాద్‌లో ఇటీవల జరిగిన బహిరంగ సభలో జనం లేకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి గంటన్నరపాటు వేచి ఉన్నాడని, లక్ష మంది వస్తారని భావించగా 10వేల మంది కూడా దాటలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుపై ఆ పార్టీ నేతలను నిలదీయాలన్నారు. నిజమైన అభివృద్ధి ఒక్క బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ కొత్త డ్రామా ఆడుతోందన్నారు. నాలుగు నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిడుతున్నారని చెప్పారు. గతంలో రైతు నీళ్ల కోసం ఆకాశం వైపు చూసేవారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలలకే రైతులు కేసీఆర్ వైపు చూస్తున్నారని తెలిపారు. తెలంగాణ వ్యవసాయరంగంపై కేసీఆర్ వేసిన ముద్రను ఎవరూ చెరపలేరని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నర్సంపేట బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, నాగెళ్లి వెంకటనారాయణ, ఎంపీపీ మోతె కళావతి, జడ్పీటీసీ కోమండ్ల జయ, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, ముఖ్యానాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, రాయిడి దుశ్యంత్‌రెడ్డి, వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, నాగిశెట్టి ప్రసాద్, గుంటి కిషన్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కొడారి రవన్న, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్య వీరన్న, క్లస్టర్ బాధ్యులు ఈర్ల నర్సింహారాములు, మోతె పద్మనాభారెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మోతె జయపాల్‌రెడ్డి, కడారి కుమారస్వామి, తాళ్లపెల్లి రాంప్రసాద్, మచ్చిక నర్సయ్యగౌడ్ ఉన్నారు. అలాగే, చెన్నారావుపేట మండల ముఖ్యనాయకులు, కార్యకర్తలతో నర్సంపేటలోని జీఆర్ గార్డెన్స్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం నెక్కొండకు వెళ్తుండగా చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎండిపోయిన పంటలను ఎంపీ అభ్యర్థి కవిత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. జడ్పీటీసీ పత్తినాయక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, మండల నాయకులు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, బాల్నె వెంకన్న, బోడ బద్దూనాయక్, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, అమినాబాద్ పీఏసీఎస్ చైర్మన్ మురుహరి రవి, మాజీ ఎంపీపీ జక్క అశోక్, వైస్ చైర్మన్ చింతకింది వంశీ పాల్గొన్నారు. కాగా, నెక్కొండ మండల కేంద్రంలో కూడా మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న హాజరయ్యారు. ఎంపీ అభ్యర్థి కవిత మాట్లాడుతూ రైతుకు రూ.2లక్షల రుణమాఫీ, కల్యాణలక్ష్మీ పథకంలో తులం బంగారం, వడ్డకు బోనస్, ఇతర హామీలు గోవింద అయ్యాయన్నారు. నెక్కొండలో పద్మావతి రైలు హాల్టింగ్ తాను ఇప్పించినట్లు తెలిపారు. తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజల వెన్నంటి ఉండి పోరాడుతానన్నారు. పెద్ది మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో నాగారం, ఇంటికన్నె, చిన్నకోర్పోలు మధ్య వట్టివాగుపై ఆనకట్టలు, చెక్‌డ్యామ్‌లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు అన్ని అనుమతులు తీసుకువస్తే ఇప్పుడ ఎమ్మెల్యే దొంతి అడ్డుకుంటున్నారని అన్నారు. జడ్పీటీసీ లావుడ్యా సరోజా హరికిషన్, ఎంపీపీ రమేశ్, సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, వైస్ ఎంపీపీ కర్నూరపు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు కొమ్ము రమేశ్‌యాదవ్, అబ్దుల్‌నభి, మాదాసు రవి, అన్నమనేని సంతోష్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఈదునూరి వెంకన్న, సారంగపాణి పాల్గొన్నారు.

రైళ్లలో చోరీలు చేసిన నిందితుడి అరెస్ట్

రూ.3లక్షలకు పైగా విలువైన వస్తువులు స్వాధీనం

ఖిలావరంగల్, ఏప్రిల్ 22 : రైళ్లలో ప్రయాణికుల బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లను చోరీ చేసిన నిందితుడిని వరంగల్ రైల్వే పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వరంగల్ జీఆర్పీ సీఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం గుండాయిపేటకు చెందిన దుర్గం ప్రశాంత్(32) వరంగల్ రైల్వేస్టేషన్ 2వ నంబర్ ప్లాట్‌ఫాంపై అనుమానాస్పదంగా తిరుగుతున్నాడు. దీంతో రైల్వే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని, బ్యాగులను తనిఖీ చేశారు. సుమారు రూ.33,66,600 విలువైన 29.011 గ్రాముల బంగారు ఆభరణాలు, 10 గ్రాములు వెండి బిల్ల, 14 సెల్‌ఫోన్లు, గడియారం లభించాయి. నిందితుడు కాజీపేట, వరంగల్ రైల్వేస్టేషన్ల మధ్య రైళ్లలో ప్రయాణికుల వద్ద చోరీ చేసినట్లు విచారణలో తేలింది. నిందితుడి వద్ద లభించిన సొత్తును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

రాజరాజేశ్వరాలయంలో చోరీ

వర్ధన్నపేట, ఏప్రిల్ 22 : ఆకేరువాగు ఒడ్డున ఉన్న రాజరాజేశ్వరాలయంలో ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. అర్చకుడు సోమవారం ఉదయం ఆలయానికి వెళ్లగా గేటు తాళం, హుండీ తాళం పగులగొట్టి ఉన్నట్లు గుర్తించి, ఆలయ పాలకమండలి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ క్లూస్ టీమ్, సిబ్బందితో చేరుకొని విచారణ చేపట్టారు. సీసీ పుటేజీని పరిశీలించగా అర్ధరాత్రి ఇద్దరు యువకులు తాళాలను పగులగొట్టి హుండీలో కానుకలను అపహరించినట్లు కనిపించింది. ఆలయ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇల్లెందలో బైక్‌ల చోరీ

ఇల్లెందలో బైక్‌ల చోరీలు వరుసగా జరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం మార్కెట్ యార్డు సమీపంలో రెండు బైక్‌లను దుండగలు అపహరణకు యత్నించి ఒకటి అక్కడే వదిలి వెళ్లిపోగా మరోదాన్ని అపహరించారు. ఆదివారం అర్ధరాత్రి కూడా బస్టాండ్ సమీపంలోని ఓ ఇంటి వెనుక బైక్‌ను అపహరించినట్లు బాధితుడు సదానందం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్సై ప్రవీణ్ బాధితుడి ఇంటికి వెళ్లి పరిశీలించారు.

చైల్డ్‌లైన్‌కు బాలిక అప్పగింత

కాజీపేట, ఏప్రిల్ 22 : ఇంటి నుంచి పారిపోయి వచ్చి దానాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్తున్న బాలికను రైల్వే ఆర్పీఎఫ్ సిబ్బంది గుర్తించి చైల్డ్‌లైన్‌కు అప్పగించారు. ఆర్పీఎఫ్ సీఐ సంజీవరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 20న సికింద్రాబాద్ నుంచి దానాపూర్‌కు వెళ్తున్న దానాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో ఒంటరి బాలిక ప్రయాణిస్తున్నట్లు పలువురు గుర్తించి సికింద్రాబాద్ 'నన్హే ఫరిస్తే' సిబ్బందికి సమాచారం అందించారు. అదే రైలులో విధులు నిర్వర్తిస్తున్న ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు వెంకటి, ప్రియాంకకు రైల్వే అధికారులు సమాచారం అందించారు. వారు ఆ బాలికను కాజీపేట ఆర్పీఎఫ్ స్టేషన్‌కు తరలించి 1098 చైల్డ్‌లైన్‌కు అప్పగించినట్లు తెలిపారు. కాగా, బాలిక పేరు ప్రియా పాండే(17) అని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

అనిల్ (ఫైల్)

పర్వతగిరి, ఏప్రిల్ 22: మండలంలోని మూడెత్తుల తండాకు చెందిన మాలోత్ అనిల్(26) ఆదివారం సాయంత్రం పొలానికి బైక్‌పై వెళ్తుండగా కింద పడి గాయాలపాలయ్యాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స కోసం దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందినట్లు ఎస్సై గుగులోత్ వెంకన్న తెలిపారు. తల్లి రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి..

సంగెం, ఏప్రిల్ 22 : గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన కారు డ్రైవర్ బదనగాని నవీన్(28) తన అత్తవాళ్లిల్లు తీగరాజుపల్లి గ్రామానికి ఆదివారం రాత్రి బైక్‌పై వస్తున్నాడు. సంగెం మండలంలోని గవిచర్ల గ్రామ శివారు కట్టుకాల్వ వద్ద గుర్తు తెలియని వాహనం నవీన్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో అతడికి తీవ్ర గాయాలు కాగా 108లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. నవీన్‌ను పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు నిర్ధారించారు. భార్య ప్రియాంక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

మూడో పెళ్లి చేసుకున్న భర్తపై ఫిర్యాదు

గిర్మాజీపేట, ఏప్రిల్ 22 : మూడో పెళ్లి చేసుకున్న భర్తపై మండిబజార్ నిజాంపురకాలనీకి చెందిన మొదటి భార్య వేల్పుగొండ సుప్రియ సోమవారం ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కాశీబుగ్గ సుందరయ్యనగర్‌కు చెందిన మద్ది సదయ్య కుమారుడు రాజేశ్, సుప్రియ ఏడేళ్లు ప్రేమించుకొని 2022 ఫిబ్రవరిలో వివాహం చేసుకున్నారు. వైవాహిక జీవితం రెండేళ్ల వరకు సాఫీగా సాగింది. ఫిబ్రవరిలో శ్రావణిని రెండో వివాహం చేసుకోగా వారి మధ్య మనస్పర్థలు రావడంతో విడాకులు ఇచ్చాడు. ఫిబ్రవరి 26న నిడిగొండ సారికను హైదరాబాద్‌లోని ఆర్యసమాజ్‌లో పెళ్లి చేసుకున్నట్లు తెలిపింది. సోమవారం ఉదయం మూడో భార్య సారిక తండ్రి శ్యాంసుందర్ తనకు ఫోన్‌చేసి తెలిపాడని పేర్కొంది. తన భర్త రాజేశ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బాధితురాలు సుప్రియ ఫిర్యాదులో పేర్కొంది.

'ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి'

చెన్నారావుపేట, ఏప్రిల్ 22: మండలంలోని జల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుడు నారాయణ సోమవారం ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. ఉపాధిహామీ జాబ్‌కార్డు ఇన్ వాలిడ్ అని చూపిస్తోందని ఫీల్డ్ అసిస్టెంట్‌ను కలువగా సరిచేసేందుకు రూ.250లంచం తీసుకున్నాడని తెలిపారు. ఉపాది హామీ కూలీలను ఇబ్బంది పెడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

స్మార్ట్‌సిటీ పనులపై దృష్టి సారించాలి : గ్రేటర్ కమిషనర్

పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, ఏప్రిల్ 22 : గ్రేటర్ పరిధిలో చేపట్టిన స్మార్ట్‌సిటీ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కరీమాబాద్ దసరా రోడ్‌లో పురోగతిలో ఉన్న స్మార్ట్‌సిటీ రోడ్డు, నాయుడు పెట్రోల్ పంప్ వద్ద జంక్షన్, ఖమ్మం ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న గ్రౌండ్ ఎంట్రెన్స్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఉర్సు చెరువు బండ్ పనులపై స్మార్ట్‌సిటీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. 5 ఎంఎల్‌డీ ఎస్ఎఫ్‌టీ ప్లాంట్‌ను తనిఖీ చేసి మురుగునీటి శుద్ధీకరణ పనితీరును పరిశీలించారు. ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, హెచ్‌వో రమేశ్, ఈఈలు శ్రీనివాస్, సంజయ్‌కుమార్, డీఈలు రవికిరణ్, సారంగం, కృష్ణమూర్తి, ఏఈలు ముజామిల్, శానిటరీ సూపర్‌వైజర్ మాదాసి సాంబయ్య, వెంకన్న, స్మార్ట్‌సిటీ ప్రతినిధులు ఆనంద్ వోలేటి, శ్రీనివాస్‌రాజు పాల్గొన్నారు.

5 శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

ముందస్తు ఆస్తి పన్నులు చెల్లించి ప్రభుత్వం ప్రకటించిన 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ అన్నారు. సోమవారం రత్న హోటల్ రూ.4.50లక్షలు, ఏషియన్ మాల్ రూ.12 లక్షల ఆస్తి పన్ను చెల్లించి ఐదు శాతం రాయితీ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30లోగా పన్నులు చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్, కృష్ణారెడ్డి, ఆర్‌వోలు షహజాదీ బేగం, యూసూఫొద్దీన్, ఆర్ఐలు భరత్ చంద్ర, సోహెల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఓట్లు అడగడానికి బీజేపీకి సిగ్గుండాలి : ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 22 : బీజేపీ పదేళ్లలో వరంగల్‌కు చేసిందేమీ లేదని, ఇప్పుడు ఓట్లు అడగడానికి సిగ్గుండాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బీజేపీ నాయకులు పదేళ్లలో చేసిన అభివృద్ధి చెప్పాలన్నారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాజీపేటలోని రైల్వే క్రూ లింకులను సికింద్రాబాద్‌కు తరలిస్తే బీజేపీ నాయకులకు అడ్డుకునే ధైర్యం లేదన్నారు. ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్‌ను ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ కులాలు, మతాల పేరిట చిచ్చుపెడుతూ చిల్లర రాజకీయాలు చేస్తున్నదన్నారు. రాముడి పేరిట ఓట్లు బిచ్చం అడుగుతున్నారని మండిపడ్డారు. 24న మడికొండలో జరిగే సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రాముడు ఒక్క బీజేపీకే పరిమితం కాదన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కత్తి వెంకట స్వామి, కూచన రవళి పాల్గొన్నారు.

మడికొండలో సీఎం సభాస్థలి పరిశీలన

మడికొండ : ఈనెల 24న మడికొండలో సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్న సభాస్థలిని సోమవారం సాయంత్రం ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి సందర్శించారు. బారికేడింగ్, పార్కింగ్, స్టేజీ, హెలీప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ 24న నిర్వహించే ఓరుగల్లు జన జాతర సభకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరుకానున్నట్లు తెలిపారు.

'అవినీతిపై చర్య తీసుకోవాలి'

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 22 : కొన్నేళ్లుగా వరంగల్ జిల్లాలోని రంగంపేట పాత సెంట్రల్‌జైలు సమీపంలోని మసీదులో జరుగుతున్న అవినీతి, వసూళ్లపై చర్యలు తీసుకోవాలని ఆ కాలనీవాసులు ఖాజా ఖుస్రూ, సాజిద్, ఖాజాపాషా, ఇంతియాజ్, ముస్సు, ముస్తాఫా, ఇక్బాల్, ఖాజా కోరారు. సోమవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. కమిటీ గడువు సమయం దాటిపోయినా వాళ్లే చలామణి అవుతూ కాలనీ ప్రజలను మోసం చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడున్నారని ఆరోపించారు. దీనిపై వక్ఫ్‌బోర్డుతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. కలెక్టర్, సీపీ వెంటనే స్పందించి అవినీతికి పాల్పడుతున్న మాసూమ్ సిద్ధిఖీ, ఇస్మాయిల్, సుభాని, అబ్దుల్ అలీమ్, చాంద్‌ఖాన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

108 సిబ్బందికి ఉత్తమ అవార్డు

హనుమకొండ, ఏప్రిల్ 22 : పరకాల 108 సర్వీస్ సిబ్బంది అవార్డుకు ఎంపికైనట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ తెలిపారు. నవంబర్‌లో కంతాత్మకూర్ చెందిన వ్యక్తి ఆత్మహత్యా యత్నం చేయగా సమయానికి ఘటన స్థలానికి చేరుకొని కాపాడిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వక్కల సంజీవ్, పైలట్ పాముల రాజు ఈ అవార్డుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్, స్టేట్ ఆపరేషన్ హెడ్ ఖలీద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారని తెలిపారు. వీరిని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్, హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి లక్ష్మణ్ అభినందించారు.

ఇద్దరు ప్రైవేట్ డాక్టర్లపై కేసు

నెక్కొండ, ఏప్రిల్ 22 : మండల కేంద్రంలో లింగనిర్ధారణ పరీక్ష, అబార్షన్ చేసిన ఇద్దరు ప్రైవేట్ వైద్యులపై పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గూడూరుకు చెందిన చికిల రవళి ఇద్దరు ఆడపిల్లల తరువాత మళ్లీ గర్భంధాల్చింది. ఈనెల 17న భర్త రాజేశ్ నెక్కొండలోని ఉపేందర్ హాస్పిటల్‌కు వెళ్లగా అక్కడ పార్థు అనే డాక్టర్ లింగనిర్ధారణ పరీక్ష చేసి ఆడపిల్ల అని నిర్ధారించారు. అబార్షన్ కోసం దంపతులు నెక్కొండలోని శ్రీవెంకటేశ్వర హాస్పిటల్‌కు వెళ్లగా డాక్టర్ నమస్కారం అబార్షన్ చేశాడు. అబార్షన్ సరిగా చేయకపోవడంతో అధిక రక్తస్రావం జరిగి సీరియస్‌గా ఉండడంతో ఆమెను హనుమకొండలోని శ్రీలలిత హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. గూడూరు పీహెచ్‌సీ మెడికల్ అధికారి బీ యమున ఈ వివరాలు తెలుసుకొని డాక్టర్లు పార్థు, నమస్కారంపై ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు : డీఎంహెచ్‌వో

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 22 : ప్రైవేట్ హాస్పిటళ్లలో అబార్షన్లు, సీ సెక్షన్ ఆపరేషన్లు చేసేవారిపై కఠినచర్యలు తీసుకుంటామని వరంగల్ డీఎంహెచ్‌వో కాజీపేట వెంకటరమణ అన్నారు. వరంగల్ ఐఎంఏ హాల్‌లో జిల్లాలోని వైద్యాధికారులు, పల్లె దవాఖానల వైద్యులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హాస్పిటళ్లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకుని, నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు. సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్‌వో సుందర్‌సింగ్, టీబీ ప్రోగ్రాం అధికారి విజయ్‌కుమార్, ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ ప్రకాశ్, ఫిజియోథెరపిస్ట్ నరసింహారెడ్డి, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, విజయలక్ష్మి, అనుపమ, నాగరాజు, నితిన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం : అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

హనుమకొండ : ఆర్ట్స్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

హనుమకొండ, ఏప్రిల్ 22 : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని అదనప